ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
MHR TV
మెదక్ | సోమవారం 28, సెప్టెంబర్ 2026 | పేజీలు: 4 | వెల: రూ.1



భారీ వర్షాలతో ఉత్తరప్రదేశ్
## అతలాకుతలం

- మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షా లు 56 మంది మృతి
- 1,021 ఇళ్లు ధ్వంసం.. 107 మూగజీవాలు మృతి
- సీతాపూర్‌లో అత్యధికంగా ఏడు మరణాలు
- మూడు జిల్లాల్లో ఐదుగురు చొప్పున మృతి
- హర్దోయీలో 272 ఇళ్లు ధ్వంసం
- సగటు కంటే 775 శాతం అధిక వర్షపాతం

3



ప్రభుత్వ బడుల్లో
## 'టెక్' విద్య

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సాంకేతిక శిక్షణ
- కోడింగ్, రోబోటిక్స్‌పై ప్రాజెక్ట్ ఆధారిత విద్య
- ప్రత్యేక నైపుణ్యాలున్న అభ్యర్థుల ఎంపికకు కసరత్తు
- ఒక్కో ల్యాబ్‌లో రూ.10 లక్షల విలువైన పరికరాలు
- సైన్స్, మ్యాథ్స్‌పై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యం
- టీచర్లకు ఇప్పటికే రోబోటిక్స్, డ్రోన్, 3డీ ప్రింటింగ్‌పై శిక్షణ
- ప్రత్యేక బోధకులతో ఏటీఎల్‌లకు మరింత ప్రయోజనం

2



2

జాతీయ భద్రతలో
## రాజీ లేదు

- జాతీయ భద్రతపై రాజీ పడబోమన్న రక్షణ మంత్రి
- ఉగ్రవాదంపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం
- పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరిక
- శాంతినే భారత్ కోరుకుంటోందని వెల్లడి
- యుద్ధం, ఇతర దేశాల భూభాగంపై భారత్‌కు ఆసక్తి లేదని వ్యాఖ్య
- మౌనాన్ని బలహీనతగా భావించొద్దని హెచ్చరిక
- ఉగ్ర చర్యలకు నిర్ణయాత్మకంగా స్పందిస్తామని స్పష్టం
- ఉరి దాడి తర్వాత సర్జికల్ దాడుల ప్రస్తావన
- పుల్వామా తర్వాత వైమానిక దాడులను గుర్తుచేసిన మంత్రి
- పహల్గాం తర్వాత 'ఆపరేషన్ సిందూర్'తో బదులిచ్చామన్న రాజ్‌నాథ్



# ఉగ్రవాదంపై రాజీ లేదు

- మనకీ బాత్ లో ప్రధాని మోదీ వెల్లడి
- భద్రత విషయంలో రాజీ ఉండదని స్పష్టం
- ఉగ్రదాడులకు తగిన జవాబు ఇస్తామని వెల్లడి
- సర్జికల్ దాడులకు పదేళ్లు పూర్తి
- 2016లో ఉగ్ర స్థావరాలపై సైనిక చర్య
- బాలాకోట్ నుంచి ఆపరేషన్ సిందూర్ వరకు
- సైనికుల ధైర్యసాహసాలకు ప్రధాని ప్రశంస
- దేశ రక్షణలో వారి త్యాగాలను గుర్తుంచుకోవాలని పిలుపు
- ఉగ్రవాదంపై దేశం ఐక్యంగా ఉండాలని సూచన
- ఆంధ్రప్రదేశ్‌లో యువత సేవలను ప్రస్తావించిన మోదీ

**ఢిల్లీ, (ప్రజాస్వరం):**
ఉగ్రవాదంపై భారత్ శూన్య సహన విధానాన్ని అనుసరిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. దేశ భద్రతకు ముప్పు కలిగించే ఎలాంటి చర్యనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఆదివారం ప్రసారమైన 'మన్ కీ బాత్' 138వ భాగంలో ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న విధానాన్ని వివరించారు. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే శక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని, ఉగ్రదాడులకు భారత్ తగిన సమాధానం ఇస్తోందని పేర్కొన్నారు.
2016 సెప్టెంబర్ 28, 29 తేదీల్లో భారత సైన్యం పాకిస్థాన్‌లోని ఉగ్రవాద మిగతా 2 లో..

రేవంత్.. ఆధారాలు
# చూపించు

- భూ ఆరోపణలపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- 2,400 ఎకరాల రికవరీకి ఆధారాలు చూపాలి
- 8 వేల ఎకరాల వ్యవహారంపై స్పష్టత ఇవ్వాలి
- అసెంబ్లీలో చేసిన ఆరోపణలను ప్రజల ముందు పెట్టాలి
- సిరిసిల్ల నేత కార్మికుల బకాయిలు చెల్లించాలి
- రూ.60 కోట్ల పెండింగ్‌పై ప్రభుత్వం సమాధానం చెప్పాలి
- బతుకమ్మ చీరల పథకాన్ని ఎందుకు నిలిపివేశారో చెప్పాలి
- రైతు రుణమాఫీ బకాయిలపై స్పష్టత ఇవ్వాలి
- రైతు భరోసా బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారో వెల్లడించాలి
- హామీల అమలుకు తేదీలు ప్రకటించాలని కేటీఆర్ డిమాండ్



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
సిరిసిల్ల పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆదివారం బహిరంగ లేఖ రాశారు. సిరిసిల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం ఇచ్చిన హామీలు, భూ వ్యవహారాలపై సీఎం స్పష్టత ఇవ్వాలని కోరారు. అసెంబ్లీలో చేసిన భూ ఆరోపణలకు ఆధారాలను ప్రజల ముందు ఉంచాలని సవాల్ చేశారు. భూముల వ్యవహారంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 8 వేల ఎకరాల భూముల మిగతా 2 లో..

# దశాబ్దాల భూ సమస్యలకు పరిష్కారం

- పెండింగ్ భూ దరఖాస్తుల పరిష్కారానికి ఆదేశాలు
- అర్హత కేసుల క్రమబద్ధీకరణకు చర్యలు
- నాలుగు ప్రభుత్వ ఉత్తర్వుల పరిధిలో పరిశీలన
- అధికారులకు స్పష్టమైన ఆదేశాలు
- 2016 ఉత్తర్వులు అమలు కాలేదన్న పొంగులేటి
- అర్హత కేసుల పరిష్కారానికి శ్రీకారం
- నిషేధిత భూముల సమస్యలపైనా దృష్టి
- ఇళ్లు, స్థలాల రిజిస్ట్రేషన్లకు వెసులుబాటు
- మిగిలిన సమస్యల పరిష్కారానికి వేగం
- ప్రజల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యమన్న మంత్రి

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పట్టణ భూ పరిమితికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, అర్హత ఉన్న కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని అధికారులను ఆదేశించింది. ఈ మేరకు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసినట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల భూ సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
పట్టణ భూ పరిమితికి సంబంధించిన నాలుగు ప్రభుత్వ ఉత్తర్వుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను అధికారులు పరిశీలించనున్నారు. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న కేసులను గుర్తించి, క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోనున్నారు. దీంతో చాలా కాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న దరఖాస్తుదారులకు ఊరట లభించే అవకాశం ఉంది.
2016లోనే ఈ భూ సమస్యల పరిష్కారానికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, గత ప్రభుత్వం వాటిని అమలు చేయలేదని మంత్రి పొంగులేటి ఆరోపించారు. ప్రస్తుతం అర్హత కలిగిన పెండింగ్ కేసులను పరిష్కరించే ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి దరఖాస్తును సంబంధిత నిబంధనలు, భూ రికార్డులు, ఇతర పత్రాలను మిగతా 2లో..




బీజేపీ ఓటు
# చోరీ చేసింది

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపణ
- దేశం రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఎదురుచూస్తోందని వ్యాఖ్య
- నిస్సందేహంగా రాహుల్ ప్రధాని అవుతారని ఉత్తమ్ ధీమా
- నేరేడుచర్లలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని వెల్లడి
- గతంలో దొడ్డు బియ్యం ఇచ్చేవారని మంత్రి విమర్శ
- కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తోందని వ్యాఖ్య
- బీఆర్ఎస్ హయాంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆరోపణ
- సూర్యాపేట జిల్లాలో మూడు లక్షలకుపైగా కొత్త కార్డులు
- రేషన్ కార్డులతో మూడు లక్షల మందికి ప్రయోజనం



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బీజేపీపై, గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. బీజేపీ ఓటు చోరీ చేసి ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఎదురుచూస్తున్నారని, రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని మిగతా 2 లో..

# రైల్వే వ్యవస్థలో సమూల మార్పులు

- మోదీ పాలనలో రైల్వేల్లో ఆధునికీకరణ
- దేశంలో తొలి ఎల్ఎన్‌జీ రైలు ప్రారంభం
- సబర్మతి నుంచి రైలుకు పచ్చజెండా
- 40 శాతం డీజిల్‌కు ప్రత్యామ్నాయంగా ఎల్ఎన్‌జీ
- రైల్వే విద్యుదీకరణలో భారీ పురోగతి
- డీజిల్ వినియోగం 108 కోట్ల లీటర్లకు తగ్గింపు
- 2030 నాటికి డీజిల్ వినియోగం సున్నాకు లక్ష్యం
- రైల్వే మౌలిక వసతుల విస్తరణ
- కాంగ్రెస్ పాలనపై అమిత్ షా విమర్శలు

**ఢిల్లీ, (ప్రజాస్వరం):**
దేశ రైల్వే వ్యవస్థను ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం సమూలంగా మార్చిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. గుజరాత్‌లోని సబర్మతి రైల్వేస్టేషన్ నుంచి దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ ఆధారిత ద్వంద్వ ఇంధన రైలును ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రైల్వేల్లో మిగతా 2లో..



# రాహుల్ విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారు

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపాటు
- ఎన్నికల సంఘం నిబద్ధతను ప్రశ్నించడం సరికాదని వ్యాఖ్య
- రాహుల్‌ను ప్రధాని చేసేందుకు ఈసీ పనిచేయదని స్పష్టం
- కాంగ్రెస్ గెలిస్తే ఈసీ సరిగ్గా పనిచేసినట్టేనా?
- ఓడితేనే అక్రమాలు జరిగాయని అంటారా? అని ప్రశ్న
- ఎన్నికల సంఘాన్ని విమర్శించే హక్కు కాంగ్రెస్‌కు లేదని వ్యాఖ్య
- బీజేపీ, ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ విమర్శలు సరికాదని వెల్లడి
- కాంగ్రెస్ ఆరోపణలను ప్రజలు తిరస్కరిస్తున్నారని వ్యాఖ్య
- ఈసీ విషయంలో మిత్రపక్షాల తీరుపై అభ్యంతరం
- కాంగ్రెస్ ఆరోపణలపై కిషన్‌రెడ్డి మండిపాటు




**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేయడాన్ని కేంద్ర మంత్రి, బీజేపీ నేత కిషన్‌రెడ్డి తప్పుబట్టారు. రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘం నిబద్ధతను ప్రశ్నిస్తూ రాహుల్ గాంధీ మాట్లాడుతున్న తీరు చూస్తే ఆయన విచక్షణ కోల్పోయినట్లు అనిపిస్తోందని మిగతా 2 లో..

# ఉగ్రవాదంపై రాజీ లేదు

**మొదటిపేజీ తరువాయి**

స్థావరాలపై సర్జికల్ దాడులు నిర్వహించి పదేళ్లు పూర్తవుతున్నాయని ప్రధాని గుర్తుచేశారు. నియంత్రణ రేఖను దాటి సైనికులు ఉగ్రవాదంపై చర్యలు చేపట్టారని తెలిపారు. ఈ దాడులు భారత ఉగ్రవాద వ్యతిరేక విధానానికి కొత్త దిశను చూపించాయని పేర్కొన్నారు.

గత దశాబ్దంలో బాలాకోట్ వైమానిక దాడి నుంచి ఆపరేషన్ సిందూర్ వరకు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ పలు సందర్భాల్లో తన వైఖరిని స్పష్టం చేసిందని మోదీ అన్నారు. భారత్‌పై ఉగ్రవాదులు దాడికి పాల్పడితే తగిన జవాబు ఉంటుందని పేర్కొన్నారు.

ఉగ్రవాదంపై పోరులో సాయుధ బలగాల ధైర్యసాహసాలను ప్రధాని ప్రశంసించారు. దేశ రక్షణ కోసం వారు చేసిన త్యాగాలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో దేశం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఇదే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో యువత చేపడుతున్న పురాతన బావుల శుభ్రత కార్యక్రమాన్ని కూడా మోదీ ప్రస్తావించారు. యువత పాత మెట్ల బావులు, ఇతర బావులను శుభ్రం చేస్తూ పురాతన వారసత్వాన్ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి ప్రయత్నాలు మన చరిత్ర, వారసత్వాన్ని మరింతగా అర్థం చేసుకోవడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.

# దశాబ్దాల భూ సమస్యలకు పరిష్కారం

**మొదటిపేజీ తరువాయి**

పరిశీలించిన తర్వాతే నిర్ణయిస్తారని మంత్రి స్పష్టం చేశారు. అర్హత ఉన్న కేసులకు మాత్రమే క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించనున్నారు.

నిషేధిత భూముల జాబితాలో ఉన్న ఆస్తుల సమస్యలపైనా ప్రభుత్వం దృష్టి పెట్టిందని పొంగులేటి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఈ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని చెప్పారు.

ఇప్పటికే కొన్ని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి వెల్లడించారు. నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ సంబంధిత అనుమతులు కలిగిన ఇళ్లు, స్థలాలు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించినట్లు తెలిపారు.

మిగిలిన నిషేధిత భూముల సమస్యలను కూడా వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి స్పష్టం చేశారు. భూ రికార్డులు, హక్కులు, రిజిస్ట్రేషన్లకు సంబంధించిన సమస్యలను నిబంధనల మేరకు పరిష్కరించనున్నట్లు తెలిపారు.

భూ సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండటంతో ఆస్తుల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు, రుణాల విషయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.

భూ రికార్డుల నిర్వహణ, హక్కుల నిర్ధారణ, రిజిస్ట్రేషన్లకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన భూ భారతి కార్యక్రమం ద్వారా కూడా సేవలు అందుతున్నాయి. భూ రికార్డుల్లో సమస్యలను సరిచేయడం, ప్రజలకు భూములపై స్పష్టత కల్పించడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది.

దశాబ్దాలుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న భూ దరఖాస్తులపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అర్హులైన భూ యజమానులకు ప్రయోజనం కలగనుంది. అయితే ప్రతి కేసును పూర్తిగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోనున్నారు. ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ బడుల్లో 'టెక్' విద్య

- **ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సాంకేతిక శిక్షణ**
- **కోడింగ్, రోబోటిక్స్‌పై ప్రాజెక్ట్ ఆధారిత విద్య**
- **ప్రత్యేక నైపుణ్యాలున్న అభ్యర్థుల ఎంపికకు కసరత్తు**
- **ఒక్కో ల్యాబ్‌లో రూ.10 లక్షల విలువైన పరికరాలు**
- **సైన్స్, మ్యాథ్స్‌పై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యం**
- **టీచర్లకు ఇప్పటికే రోబోటిక్స్, డ్రోన్, 3డీ ప్రింటింగ్‌పై శిక్షణ**
- **ప్రత్యేక బోధకులతో ఏటీఎల్‌లకు మరింత ప్రయోజనం**
- **విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలే లక్ష్యం**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్స్ (ఏటీఎల్) నిర్వహణకు ఇన్‌స్ట్రక్టర్ల (బోధకుల) భర్తీకి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. విద్యార్థులకు కోడింగ్, రోబోటిక్స్, తదితర ప్రాజెక్ట్ ఆధారిత విద్యలో శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో సైన్స్, గణితం (మ్యాథ్స్) సబ్జెక్టులపై ప్రత్యేక ఆసక్తిని పెంపొందించేందుకు పీఎంశ్రీ స్కూళ్లలో అటల్ టింకరింగ్ ల్యాబ్ (ఏటీఎల్ )లను ఏర్పాటు చేశారు. ఇందులో ప్రతి ఏటీఎల్ లో రూ.10లక్షల విలువైన రోబోటిక్స్‌తో పాటు ఆధునిక ప్రయోగ పరికరాలను అందించారు. వీటిని ఏ విధంగా వినియోగించాలో సైన్స్ టీచర్లకు గతంలో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో డయోడ్స్ కెపాసిటర్లు, బ్రెడ్ బోర్డును ఉపయోగించి సర్క్యూట్ల తయారీ, డ్రోన్లను ఫోన్‌తో అనుసంధానం చేయడంతో పాటు నమూనా రోబోటిక్స్‌లను విడిభాగాలతో తయారు చేయించి ఆపరేట్ చేయడం, త్రీడీ ముద్రణ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. అయితే టీచర్లే కాకుండా సంబంధిత విషయాల్లో స్పెషలైజేషన్ ఉన్న అభ్యర్థులను ఎంపిక చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్స్ (ఏటీఎల్) నిర్వహణకు ఉపయోగిస్తే మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించవచ్చని విద్యాశాఖ భావిస్తోంది.

**రూ.18వేల వేతనం..**

ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను అందుబాటులోకి తెచ్చి, వారికి ప్రాక్టికల్ విజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా ప్రత్యేక ఇన్‌స్ట్రక్టర్లను భర్తీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ పోస్టుకు బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ కనీస విద్యార్హతగా నిర్ణయించారు. ఎంపికైన ఇన్‌స్ట్రక్టర్లకు నెలకు రూ.18వేల గౌరవ వేతనం చెల్లించనున్నారు. ఇది ప్రాజెక్ట్ ఆధారిత పథకం కావడంతో, అభ్యర్థులకు ఎలాంటి రాత పరీక్ష నిర్వహించట్లేదని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులకు ప్రాక్టికల్ ప్రాజెక్టులపై మార్గదర్శనం చేసేందుకు తగిన అర్హత, నైపుణ్యం కలిగిన వారిని నియమించనున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తు ప్రక్రియ త్వరలోనే వెల్లడికానున్నాయి

**జపాన్ స్ఫూర్తితో..**

ఇటీవల జపాన్‌ను సందర్శించిన విద్యాశాఖ అధికారులు, టీచర్లు అక్కడి విద్యావిధానంలో థియరీ కంటే ప్రాక్టికల్స్ (ప్రయోగాత్మక బోధన)కు ఇస్తున్న ప్రాధాన్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా ప్రయోగాల ద్వారా నేర్పించడం వల్ల సబ్జెక్టుపై పట్టు సాధించవచ్చని గుర్తించారు. ఆ తరహా ప్రాక్టికల్ విధానాన్ని రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలోనూ విరివిగా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు కోడింగ్, రోబోటిక్స్, త్రీడీ ప్రింటింగ్, డిజైన్ థింకింగ్ వంటి ఆధునిక సాంకేతిక అంశాల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా వారిలో పరిశోధనాత్మక ఆలోచనలను పెంపొందించవచ్చని అధికారులు భావిస్తున్నారు. త్వరలోనే ఈ ఇన్‌స్ట్రక్టర్ల నియామక ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు వెలువడే అవకాశముంది.




# రేవంత్.. ఆధారాలు చూపించు

**మొదటిపేజీ తరువాయి**

వ్యవహారానికి సంబంధించి ప్రభుత్వం చేసిన ఆరోపణలపై కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. అందులో 2,400 ఎకరాలను రికవరీ చేసినట్లు ప్రభుత్వం పేర్కొంటున్న నేపథ్యంలో.. ఆ భూములు ఎక్కడ ఉన్నాయి, వాటికి సంబంధించిన వివరాలు, రికవరీకి ఆధారాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. సర్వే నంబర్లు, గ్రామాలు, మండలాల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

భూ ఆరోపణలను నిరూపించలేకపోతే ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలని కేటీఆర్ లేఖలో పేర్కొన్నట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. గతంలోనూ సిరిసిల్ల భూముల అంశంపై కేటీఆర్ ఇదే తరహాలో అధికారిక వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలపై సంబంధిత విచారణ, చట్టపరమైన ప్రక్రియలో తుది నిర్ధారణ జరగాల్సి ఉంది.

చేనేత రంగం విషయంలోనూ కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ఎందుకు నిలిపివేశారో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. సిరిసిల్ల నేత కార్మికులకు చెల్లించాల్సిన రూ.60 కోట్ల పెండింగ్ బకాయిలను ఎప్పుడు విడుదల చేస్తారో ప్రకటించాలని డిమాండ్ చేశారు.

రైతుల సమస్యలపైనా కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీ ప్రక్రియను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో వెల్లడించాలని కోరారు. రైతు భరోసా బకాయిలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు సంబంధించిన హామీలు, రైతుబీమా వంటి అంశాలపై కూడా తేదీలతో కూడిన సమాధానం ఇవ్వాలని కోరినట్లు తాజా కథనాలు పేర్కొన్నాయి.

సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలను కూడా కేటీఆర్ లేఖలో ప్రస్తావించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి పనుల బకాయిలను విడుదల చేయాలని కోరారు. జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలకు నిధులు, 'మన ఊరు-మన బడి' పనులకు సంబంధించిన పెండింగ్ బకాయిలు, కొత్త పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ జోన్, ఆక్వా హబ్ వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరినట్లు వార్తా కథనాలు వెల్లడించాయి.

ఆరు గ్యారెంటీల అమలుపైనా కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం స్పష్టమైన తేదీలను ప్రకటించాలని కోరారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం, ఆసరా పెన్షన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఇదిలా ఉండగా, సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 30న సిరిసిల్లలో పర్యటించేందుకు కాంగ్రెస్ పార్టీ ఏర్పాట్లు చేస్తోంది. భారీ బహిరంగ సభతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేలా ఏర్పాట్లు జరుగుతున్నట్లు తాజా వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో కేటీఆర్ బహిరంగ లేఖ రాయడం సిరిసిల్ల పర్యటనకు రాజకీయ ప్రాధాన్యం తీసుకొచ్చింది.

సిరిసిల్లలో సీఎం పర్యటన సందర్భంగా భూ వ్యవహారాలు, చేనేత రంగం, రైతుల సమస్యలు, అభివృద్ధి పనులు, ఎన్నికల హామీల అమలు వంటి అంశాలపై రేవంత్‌రెడ్డి ఏం మాట్లాడతారన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు కేటీఆర్ లేవనెత్తిన అంశాలపై ప్రభుత్వం నుంచి వచ్చే సమాధానాలపై కూడా రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. ప్రస్తుతం ఇరుపక్షాల మధ్య ఉన్న భూ ఆరోపణలు రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణల దశలో ఉండగా.. సంబంధిత విచారణలు, అధికారిక రికార్డులు, చట్టపరమైన ప్రక్రియ ఆధారంగానే వాటిపై తుది నిర్ధారణ జరగాల్సి ఉంటుంది.

## రాహుల్ విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారు

**మొదటిపేజీ తరువాయి**

వ్యాఖ్యానించారు.

ఎన్నికల సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా పనిచేయాల్సిన అవసరం లేదని కిషన్‌రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు ఎన్నికల సంఘం పనిచేయదని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా తన విధులను నిర్వహిస్తుందని తెలిపారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే ఎన్నికల సంఘం సక్రమంగా పనిచేసినట్లు, అదే పార్టీ ఓటమి పాలైతే ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించడం ఏ విధంగా సమర్థనీయమని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల ఫలితాలను బట్టి ఎన్నికల సంఘం పనితీరును అంచనా వేయడం సరికాదని వ్యాఖ్యానించారు.

బీజేపీని, ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల సంఘాన్ని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్, రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికల సంఘానికి సంబంధించిన అంశంలో కాంగ్రెస్‌కు మద్దతుగా మాట్లాడుతున్న మిత్రపక్షాల తీరుపైనా కిషన్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు వ్యక్తం చేసే ముందు అందుబాటులో



ఉన్న వాస్తవాలు, ఆధారాలను పరిశీలించాలని సూచించారు. ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో దేశ రాజకీయాల్లో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు బీజేపీ నేతలు కాంగ్రెస్ ఆరోపణలను ఖండిస్తూ ఎన్నికల సంఘంపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సంఘం స్వతంత్రత, ఓటరు జాబితాలు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## రైల్వే వ్యవస్థలో సమూల మార్పులు

**మొదటిపేజీ తరువాయి**

గత 12 ఏళ్లలో చేపట్టిన ఆధునికీకరణ, విద్యుదీకరణ, మౌలిక వసతుల అభివృద్ధిని వివరించారు.

2014లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వే వ్యవస్థలో అనేక కొత్త సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని అమిత్ షా అన్నారు. ప్రత్యేక సరకు రవాణా మార్గాలు, వేగవంతమైన రైలు వ్యవస్థలు, ఆధునిక రైల్వేస్టేషన్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ రైల్వే భద్రత, రవాణా సామర్థ్యాన్ని పెంచుతున్నామని పేర్కొన్నారు.

రైల్వేల్లో డీజిల్ వినియోగం గణనీయంగా తగ్గిందని అమిత్ షా తెలిపారు. 201516లో 293 కోట్ల లీటర్లుగా ఉన్న డీజిల్ వినియోగం 202425 నాటికి 108 కోట్ల లీటర్లకు తగ్గిందన్నారు. 2030 నాటికి డీజిల్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

201011లో ఏడాదికి సగటున 75 కిలోమీటర్ల మేర రైల్వే మార్గాల విద్యుదీకరణ జరిగేదని, 202324 నాటికి అది 7,188 కిలోమీటర్లకు పెరిగిందని అమిత్ షా వెల్లడించారు. దేశవ్యాప్తంగా 99.6 శాతం రైల్వే నెట్‌వర్క్ విద్యుదీకరణ పూర్తయిందని తెలిపారు.

సబర్మతి నుంచి ప్రారంభించిన కొత్త రైలు పూర్తిగా ఎల్ఎన్‌జీతో కాకుండా ఎల్ఎన్‌జీ, డీజిల్ రెండింటితో నడిచే విధంగా రూపొందించారు. రైలులోని రెండు శక్తి ఇంజిన్లను ఈ ద్వంద్వ ఇంధన విధానానికి మార్చారు. ఎల్ఎన్‌జీ వినియోగం ద్వారా డీజిల్ అవసరాన్ని సుమారు 40 శాతం వరకు తగ్గించవచ్చని రైల్వే అధికారులు తెలిపారు. ఇంధన వ్యయం, డీజిల్ వినియోగం, కాలుష్య ఉద్గారాలను తగ్గించడం ఈ ప్రయోగం ప్రధాన ఉద్దేశం.

ఈ రైలుకు సంబంధించిన రెండు శక్తి ఇంజిన్లపై 2,000 కిలోమీటర్లకు పైగా ప్రయోగాత్మక ప్రయాణాలు నిర్వహించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఎనిమిది బోగీల రైలుకు ఏడాదికి సుమారు రూ.23.9 లక్షల వరకు ఇంధన వ్యయం ఆదా కావచ్చని అంచనా వేశారు.

రైల్వే అభివృద్ధితో పాటు కాంగ్రెస్ పాలనపై అమిత్ షా విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలనలో కుంభకోణాలు తప్ప మరేమీ జరగలేదని ఆరోపించారు. గత 12 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీపై ఎవరూ అవినీతి ఆరోపణలు చేయలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ విమర్శలను వాస్తవాలు, గణాంకాల ఆధారంగా చర్చించాలని సవాలు చేశారు. సబర్మతి కార్యక్రమంలో ఎల్ఎన్‌జీ రైలుతో పాటు పలు రైల్వే అభివృద్ధి ప్రాజెక్టులను కూడా అమిత్ షా ప్రారంభించారు. మొత్తం రూ.1,542 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టినట్లు అధికారిక ప్రసార సంస్థ తెలిపింది.

# బీజేపీ ఓటు చోరీ చేసింది

**మొదటిపేజీ తరువాయి**

వ్యాఖ్యానించారు. ఓటరు జాబితాలు, ఎన్నికల ప్రక్రియపై కాంగ్రెస్ నేతలు ఇటీవల బీజేపీ, ఎన్నికల సంఘంపై చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఉత్తమ్ వ్యాఖ్యలు చేశారు.

నేరేడుచర్ల మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎస్పీ నరసింహ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తోందని తెలిపారు. అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డుల ద్వారా నిత్యావసర సరుకులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో పేదలకు నాణ్యత లేని దొడ్డు బియ్యం పంపిణీ చేసేవారని, వాటిని కొందరు లబ్ధిదారులు వినియోగించకుండా విక్రయించేవారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం తెలంగాణలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం అందిస్తోందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు 90 శాతం మంది పేదలు సన్నబియ్యం తింటున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పేద కుటుంబాలకు అందించే రేషన్ బియ్యం నాణ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేస్తోందని వివరించారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సమర్థంగా అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల జారీపై కూడా మంత్రి విమర్శలు చేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. కొత్త కుటుంబాలు ఏర్పడినా, కుటుంబ సభ్యుల సంఖ్య పెరిగినా కొత్త కార్డుల జారీపై గత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇదే అంశంపై గతంలోనూ ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శలు చేసినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు మంత్రి గతంలో వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య కోటికిపైగా ఉందని సంబంధిత ప్రకటనల్లో పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

సూర్యాపేట జిల్లాలో మూడు లక్షలకుపైగా కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంలో కొత్తగా లక్షకుపైగా కార్డులు అందించామని, వాటి ద్వారా సుమారు మూడు లక్షల మంది లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో సుమారు పది లక్షల మంది సన్నబియ్యం పొందుతున్నారని కూడా మంత్రి వెల్లడించారు.

మంత్రి తన ప్రసంగంలో రాజకీయ అంశాలను కూడా ప్రస్తావించారు. బీజేపీ ఓటు చోరీ చేసి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఓటరు జాబితాల సవరణ, ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (SIR), ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేతలు ఇటీవల తీవ్ర విమర్శలు చేస్తున్నారు. రాహుల్ గాంధీ కూడా సెప్టెంబర్ 24న ఓటు చోరీ, చట్టాల చోరీ అంటూ ఎన్నికల ప్రక్రియపై ఆరోపణలు చేశారు. బీజేపీ మాత్రం ఆ ఆరోపణలను నిరాధారమైనవిగా ఖండించింది.

రాహుల్ గాంధీ ప్రధాని కావాలని దేశం ఎదురుచూస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం నిస్సందేహమని ఆయన అన్నారు. ఇది మంత్రి చేసిన రాజకీయ వ్యాఖ్య కాగా, రాబోయే ఎన్నికల ఫలితాలపై ముందస్తు నిర్ధారణగా పరిగణించలేం.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో పాటు నేరేడుచర్ల పరిసర ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లోనూ మంత్రి పాల్గొన్నారు. సెప్టెంబర్ 27, 28 తేదీల్లో హుజూర్‌నగర్, మిర్యాలగూడ, సూర్యాపేట ప్రాంతాల్లో రేషన్ కార్డుల



పంపిణీతో పాటు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు నిర్వహించేందుకు మంత్రి పర్యటనకు సంబంధించిన కార్యక్రమాలు ఖరారైనట్లు ముందస్తు సమాచారం వెల్లడించింది.

పేదలకు రేషన్ కార్డులు, నాణ్యమైన బియ్యం పంపిణీ, కొత్త లబ్ధిదారుల చేర్పు వంటి అంశాలను ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలుగా ముందుకు తీసుకెళ్తుండగా.. రేషన్ కార్డుల జారీపై గత ప్రభుత్వ పనితీరును కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా ప్రశ్నిస్తోంది. మరోవైపు ఎన్నికల ప్రక్రియ, ఓటరు జాబితాలపై కాంగ్రెస్, బీజేపీ మధ్య ఆరోపణలు ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో నేరేడుచర్లలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# జాతీయ భద్రతలో రాజీ లేదు

- **జాతీయ భద్రతపై రాజీ పడబోమన్న రక్షణ మంత్రి**
- **ఉగ్రవాదంపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం**
- **పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరిక**
- **శాంతినే భారత్ కోరుకుంటోందని వెల్లడి**
- **యుద్ధం, ఇతర దేశాల భూభాగంపై భారత్‌కు ఆసక్తి లేదని వ్యాఖ్య**
- **మౌనాన్ని బలహీనతగా భావించొద్దని హెచ్చరిక**
- **ఉగ్ర చర్యలకు నిర్ణయాత్మకంగా స్పందిస్తామని స్పష్టం**
- **ఉరి దాడి తర్వాత సర్జికల్ దాడుల ప్రస్తావన**
- **పుల్వామా తర్వాత వైమానిక దాడులను గుర్తుచేసిన మంత్రి**
- **పహల్గాం తర్వాత 'ఆపరేషన్ సిందూర్'తో బదులిచ్చామన్న రాజ్‌నాథ్**

**ఢిల్లీ, (ప్రజాస్వరం):**

జాతీయ భద్రత విషయంలో భారత్ ఎన్నడూ రాజీపడబోదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే చర్యలకు పాల్పడితే తగిన రీతిలో స్పందిస్తామని పాకిస్థాన్‌ను హెచ్చరించారు. భారత్ శాంతినే కోరుకుంటుందని, యుద్ధం చేయడం లేదా మరో దేశ భూభాగాన్ని ఆక్రమించడం తమ విధానం కాదని పేర్కొన్నారు. అయితే భారత్ మౌనాన్ని బలహీనతగా భావిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సెప్టెంబర్ 27న నిర్వహించిన జాతీయ భద్రతకు సంబంధించిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఏదైనా సమస్య పరిష్కారానికి భారత్ ముందుగా చర్చలనే మార్గంగా ఎంచుకుంటుందని రాజ్‌నాథ్ తెలిపారు. అయితే దేశ ప్రజలకు హాని కలిగించే చర్యలు, ఉగ్రవాద కార్యకలాపాలకు ప్రోత్సాహం కొనసాగితే చర్చలకు అవకాశం ఉండదన్నారు. అలాంటి పరిస్థితుల్లో భారత స్పందన నిర్ణయాత్మకంగా ఉంటుందని పేర్కొన్నారు.

ఉరి దాడి తర్వాత సర్జికల్ దాడులు, పుల్వామా దాడి తర్వాత వైమానిక దాడులు, పహల్గాం ఉగ్ర దాడి అనంతరం 'ఆపరేషన్ సిందూర్' వంటి చర్యలను ఈ సందర్భంగా రాజ్‌నాథ్ ప్రస్తావించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో భారత్ తన విధానాన్ని మరింత కఠినతరం



చేసిందని ఆయన గతంలోనూ స్పష్టం చేశారు. పాకిస్థాన్ నుంచి ఉగ్రదాడి జరిగితే దాన్ని భారతదేశంపై యుద్ధ చర్యగా పరిగణిస్తామని రాజ్‌నాథ్ సెప్టెంబర్ 24న మరో కార్యక్రమంలో పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో భారత్ రక్షణ సామర్థ్యాలను, దౌత్యపరమైన చర్యలను సమాంతరంగా కొనసాగిస్తోందని తెలిపారు.

# యాదగిరి గుట్టకు తరలిన తెలంగాణ ఉద్యమకారుల పోరమ్ నాయకులు

- **ఉద్యమకారుల పోరమ్ తొమ్మిదవ ఆవిర్భావ సభ**

**జవహర్ నగర్, సెప్టెంబర్ 27, (ప్రజాస్వరం)**

తెలంగాణ ఉద్యమకారుల పోరమ్ 9వ ఆవిర్భావం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఏర్పాటుచేసిన ఆవిర్భావ సమావేశానికి జవహర్ నగర్ నుంచి ఉద్యమకారులు భారీ స్థాయిలో తరలి వెళ్లారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 9వ ఆవిర్భావ సభను నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జవహర్ నగర్ ఉద్యమకారుల పోరమ్ అధ్యక్షులు పిన్నోజు సుధాకర్ చారి, నాయకులు తాండ్ర జలంధర్, మూల సోమయ్య, ఆరూరి నరసింహ, ఖాసీం, పాము భాస్కర్, వెంకటేష్ గౌడ్, మొగిలి పాక పరశురాం, ఎల్ల స్వామి, ఆనంద్ ప్రకాష్, వెంకట నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.





# అక్షరాస్యత పెంచడానికి ఉల్లాస్ శిక్షణ...

**సెప్టెంబర్ 27 (ప్రజా స్వరం) ప్రతినిధి**

మెదక్ జిల్లాలోని తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం లో ఆదివారం నిరక్షరాస్యతపై ఉల్లాస్ ఉద్యమం అక్షరాస్యత శిక్షణ SHG మహిళలు. మెదక్ జిల్లా తూప్రాన్, రామాయంపేట, మెదక్ మున్సిపాలిటీలలో ఉల్లాస్ కార్యక్రమం 15 ఏళ్లు దాటిన నిరక్షరాస్యులకు అక్షర జ్ఞానం 1200 మందికి 3 నెలల శిక్షణ మెదక్ జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమాన్ని మెప్మా ఆధ్వర్యంలో అమలు చేస్తున్నారు.

ఇందులో భాగంగా 15 సంవత్సరాలు దాటిన నిరక్షరాస్యులను గుర్తించి, వారికి అక్షరాలు నేర్పించేందుకు స్వయం సహాయక సంఘాలలో చదువుకున్న మహిళలను అక్షరాస్యత (వాలంటీర్లు) గా నియమించారు.

తొలి విడతలో రామాయంపేట మున్సిపాలిటీ 200 మంది తూప్రాన్ మున్సిపాలిటీ 200 మంది సదాశివపేట, మెదక్ మున్సిపాలిటీలలో మరో 600 మందికి పైగా మొత్తం దాదాపు 1200 మంది నిరక్షరాస్యులను గుర్తించి, సాయంత్రం వేళల్లో SHG సభ్యులతో 3 నెలల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు మెదక్ మెప్మా పిడి హన్మంత్ రెడ్డి తెలిపారు

ఈ కార్యక్రమంపై ఆదివారం తూప్రాన్ లో మెప్మా PD హనుమంత్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించి పూర్తి వివరాలు వెల్లడించరు . శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఫౌండేషన్ సర్టిఫికెట్లు అందజేస్తామని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో సంబంధిత మున్సిపాలిటీల TMCలు, RPలు పాల్గొన్నారు.



# ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పర్యటన

- **కోమటి చెరువు, రూబీ నెక్లెస్ రోడ్ పరిసరాల్లో పారిశుద్ధ్య పనుల పరిశీలన**

**సిద్దిపేట, ప్రజాస్వరం :**

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ పట్టణంలోని పర్యాటక ప్రాంతాల్లో పర్యటించారు. కోమటి చెరువు, రూబీ నెక్లెస్ రోడ్ పరిసరాల్లో వాకింగ్, సైక్లింగ్ చేస్తూ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.

పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని కమిషనర్ సూచించారు. పట్టణ పరిశుభ్రతతో పాటు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించేలా వాకింగ్, సైక్లింగ్ వంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రాధాన్యతను సంతరించుకుంది. పర్యాటక ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




# భారీ వర్షాలతో ఉత్తరప్రదేశ్ అతలాకుతలం

- **మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షా లు 56 మంది మృతి**
- **1,021 ఇళ్లు ధ్వంసం.. 107 మూగజీవాలు మృతి**
- **సీతాపూర్‌లో అత్యధికంగా ఏడు మరణాలు**
- **మూడు జిల్లాల్లో ఐదుగురు చొప్పున మృతి**
- **హర్దోయిలో 272 ఇళ్లు ధ్వంసం**
- **సగటు కంటే 775 శాతం అధిక వర్షపాతం**

ఉత్తరప్రదేశ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలు, ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో పలు ప్రాంతాల్లో తీవ్ర నష్టం సంభవించింది. ఇప్పటివరకు 56 మంది ప్రాణాలు కోల్పోగా.. 46 మంది గాయపడ్డారు. 107 మూగజీవాలు మృతి చెందాయి. 1,021 ఇళ్లు దెబ్బతిన్నట్లు రాష్ట్ర సహాయ కమిషనర్ కార్యాలయం వెల్లడించింది.

భారీ వర్షాలకు అత్యధికంగా సీతాపూర్ జిల్లా ప్రభావితమైంది. అక్కడ ఏడుగురు మృతి చెందారు. లఖింపూర్ ఖేరి, బ్రహైచ్, బలరాంపూర్ జిల్లాల్లో ఐదుగురు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. అయోధ్య, గోరఖ్‌పూర్ జిల్లాల్లో నలుగురు చొప్పున మృతి చెందారు. ఇతర జిల్లాల్లోనూ వర్షం, వరదలు, పిడుగులు, ఇళ్ల కూలిపోవడం వంటి ఘటనల్లో ప్రాణనష్టం సంభవించింది.

ఇళ్ల ధ్వంసంలో హర్దోయి జిల్లా ముందంజలో ఉంది. అక్కడ 272 ఇళ్లు దెబ్బతిన్నాయి. సీతాపూర్‌లో 108 ఇళ్లు ధ్వంసమయ్యాయి. చందౌలీ, ఔరయ్యా, గోండా, హమీర్‌పూర్, షాజహాన్‌పూర్, బ్రహైచ్ జిల్లాల్లోనూ పెద్ద సంఖ్యలో ఇళ్లు దెబ్బతిన్నాయి. భారీ వర్షాలకు పంటలకు కూడా నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు.

మూగజీవాలపైనా వర్ష ప్రభావం తీవ్రంగా పడింది. రాష్ట్రవ్యాప్తంగా 107 మూగజీవాలు మృతి చెందినట్లు అధికారిక గణాంకాలు వెల్లడించాయి. హర్దోయిలో అత్యధికంగా 28 మూగజీవాలు మృతి చెందగా.. సీతాపూర్‌లో 16, కన్నౌజ్‌లో 14, బ్రహైచ్‌లో ఏడు, కాన్పూర్ దేహాత్‌లో ఏడు, ఉన్నావ్‌లో ఆరు మూగజీవాలు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.

వర్షపాతం కూడా సాధారణం కంటే భారీగా నమోదైంది. శుక్రవారం నుంచి ఆదివారం వరకు రాష్ట్రంలో సగటున 66.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణంగా ఇదే సమయంలో 7.6 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదవుతుంది. అంటే సాధారణం కంటే ఏకంగా 775 శాతం అధిక వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోని 75 జిల్లాల్లో 56 జిల్లాల్లో అత్యధిక వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

ఫరూఖాబాద్‌లో సాధారణం కంటే 7,385 శాతం అధిక వర్షపాతం నమోదైంది. కన్నౌజ్‌లో 5,664 శాతం, షాజహాన్‌పూర్‌లో 4,408 శాతం, హమీర్‌పూర్‌లో 4,240 శాతం, మహోబాలో 4,100 శాతం అధిక వర్షపాతం నమోదైనట్లు రాష్ట్ర సహాయ కమిషనర్ కార్యాలయం తెలిపింది.



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం భూభాగంలోకి ప్రవేశించడంతో వర్షాలు తీవ్రరూపం దాల్చినట్లు అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో వరద పరిస్థితులు ఏర్పడి సాధారణ జనజీవనం స్తంభించింది.

భారీ వర్షాల కారణంగా రహదారులపై నీరు నిలిచిపోయింది. పలు ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పంటలు దెబ్బతినడంతో రైతులు నష్టపోయారు. పంట నష్టంపై పూర్తి అంచనా ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. సహాయ, పునరావాస చర్యలు కొనసాగుతున్నాయి.

మరోవైపు మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. సెప్టెంబర్ 27న తూర్పు ఉత్తరప్రదేశ్‌లో భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులకు అవకాశం ఉందని పేర్కొంది. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోనూ అతి భారీ వర్షాలకు అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. సెప్టెంబర్ 28 తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక వర్ష హెచ్చరికలు లేవని తాజా సూచనల్లో పేర్కొంది.

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులకు తక్షణ సహాయం అందించాలని రాష్ట్ర సహాయ కమిషనర్ ఆదేశించారు. సహాయ, రక్షణ చర్యల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ప్రభావిత కుటుంబాలను అధికారులు నేరుగా కలిసి అవసరమైన సహాయం అందించాలని సూచించారు.

ఇప్పటికే భారీ వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న ఉత్తరప్రదేశ్‌లో ప్రాణ, ఆస్తి నష్టం పెరుగుతోంది. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. పంట నష్టం, ఇళ్ల నష్టం, ఇతర ఆస్తి నష్టంపై పూర్తి వివరాలు సేకరించిన తర్వాత మరింత స్పష్టమైన గణాంకాలు వెలువడే అవకాశం ఉంది.

# కొండా లక్ష్మణ్ బాపూజీ నేటి తరానికి ఆదర్శం

- **సాదుల పవన్ కుమార్**

**నంగునూరు, సెప్టెంబర్ 27 ప్రజా స్వరం**



నంగునూర్ మండల కేంద్రంలో పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నాయకులు, పద్మశాలి సమాజ ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రాంతానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని దేశ సేవ చేసిన ఆయన.. అనంతరం తెలంగాణ ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి రామలింగం, సాదుల చంద్రశేఖర్, దాసరి రవి, కారపురి శ్రీనివాస్, బింగి రవీందర్, బొజ్జ మహేష్, ఆనందాస్ విష్ణుమూర్తి, దాసరి మల్లేశం, కారంపూరి రామచంద్రం, ఆరగొండ శశి, పోతన వినోద్, దికొండ భాను, దాసరి వినయ్, దాసరి శేఖర్, వేముల ప్రశాంత్, గాజర్ల సిద్ధు, దాసరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో 18 శాతం నిధులు విద్యకు కేటాయించాలి

- **ఆరుట్ల తరహాలో మండలానికి మూడు ప్రభుత్వ పాఠశాలలను నిర్మించాలి**
- **గబ్బిలాల పేటలో తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ రౌండ్ టేబుల్ సమావేశం**

**జవహర్ నగర్, సెప్టెంబర్ 27, (ప్రజాస్వరం):**





తెలంగాణ పీపుల్స్ ఫ్రెంట్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా బస్సు యాత్రలో బడినిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అందులో భాగంగా శనివారం రాత్రి జవహర్ నగర్ లోని గబ్బిలాల పేటకు చేరుకున్న బస్సు యాత్ర , బడినిద్ర చేపట్టారు .ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా తెలంగాణ పీపుల్స్ ఫ్రెంట్ ప్రొఫెసర పద్మజ షా, మాజీ ఐఏఎస్ అధికారులు ఆకునూరి మురళి, ఎన్ వి రెడ్డి,ఎం చెంప లాల్ , ఎన్ రుబీనా, సృజన యాదవ్, ముప్పూరి కుమార్,నిఖిల్ విజయ్ కృష్ణ, పాలకూరి అశోక్ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి మరీ దీనంగా ఉందని పాఠశాలలకు కనీసం ప్రహరీ గోడలు, మూత్రశాల, క్లాస్ రూమ్స్ బ్లాక్ బోర్డ్స్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేవని బడ్జెట్లో విద్యకు 18 శాతం నిధులు కేటాయించి ఆరుట్ల తరహా పాఠశాలలను రాష్ట్ర వ్యాప్తంగా మండలానికి మూడు నిర్మించాలని వారన్నారు. గబ్బిలాల పేటలో విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికే ప్రభుత్వ పాఠశాల కోసం స్థానిక నాయకులు కృషి చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వెంటనే ఇక్కడ ఆరుట్ల తరహా పాఠశాల నిర్మాణం చేపట్టాలని ,ప్రైవేటు విద్యాసంస్థలపై ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చి ఫీజుల నియంత్రణ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాము అన్న మెమోరియల్ కప్‌లో రాజబొల్లారం వారియర్స్ విజయం

**ప్రజాస్వరం,మేడ్చల్:**

రాము అన్న మెమోరియల్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్కంఠభరితంగా సాగింది. ఫైనల్‌లో రాజబొల్లారం వారియర్స్ విజేతగా నిలవగా, రాజబొల్లారం తండా జూనియర్స్ రన్నరప్‌గా నిలిచింది.విజేత జట్టు కెప్టెన్ రాజబాబుకు రూ.6,666 నగదు బహుమతి, ట్రోఫీ, రన్నరప్ జట్టు కెప్టెన్ సాంబకు రూ.3,333 నగదు బహుమతి, ట్రోఫీని సుభాష్ అందజేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన భగవాన్‌ను బెస్ట్ బౌలర్‌గా, అరుణ్‌ను బెస్ట్ బ్యాట్స్‌మన్‌గా ఎంపిక చేశారు.టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు సాయిబాబు, రాజుబాబు, భాస్కర్, నాగార్జునలను పలువురు అభినందించారు. గ్రామ పెద్దలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# లేడీ ఓరియెంటెడ్ మూవీలో రెజీనా కసాండ్రా..



కంటెంట్ ఉన్న చిత్రాలు ఎంచుకుంటూ హీరోయిన్‌గా రాణిస్తున్న రెజీనా కసాండ్రా.. ఇప్పుడు మరో ప్రయోగానికి సిద్ధం అయినట్లు తెలుస్తోంది. 'సిల నేరంగలిల్ సిల మనితర్గళ్' అండ్ 'బాంబ్' వంటి చిత్రాలతో దర్శకుడుగా గుర్తింపు తెచ్చుకున్న డైరెక్టర్ విశాల్ వెంకట్ దర్శకత్వంలో రాబోతున్న తదుపరి ప్రాజెక్టులో ఈ హీరోయిన్ ఓకే అయినట్లు తెలుస్తోంది. ఇదొక లేడీ ఓరియెంటెడ్ మూవీ అని తెలుస్తుండగా.. ఇందులో రెజీనా శక్తివంతమైన, బలమైన కేంద్ర పాత్రలో కనిపిస్తుందని తెలుస్తుంది. ఇక క్రేజీ ప్రాజెక్టు యొక్క రెగ్యులర్ షూటింగ్ ఇటీవల ఘనంగా స్టార్ట్ కాగా.. సైలెంట్‌గా చిత్రీకరణ పూర్తి చేస్తున్నారట మేకర్స్. అంతే కాకుండా.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అండ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్‌కు చెందిన 'జి స్క్వాడ్' సంస్థలు ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. ఇక ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా వెల్లడి కానున్నాయని తెలుస్తుండగా.. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన పోస్టులు నెట్టింట సందడి చేస్తున్నాయి.

# ఆ భారాన్ని మహిళలపై మోపడం ఆపండి!

సామాజిక మాధ్యమాల్లో స్త్రీ ద్వేషపూరిత చర్చను.. స్త్రీ, పురుషుల మధ్య పోరాటంగా చూడకూడదని అన్నారు హిందీ నటి కృతిసనన్. ఇటీవల బిహార్‌లోని జముయి జిల్లాలో ఓ మైనర్ విద్యార్థినిని చుట్టుముట్టి లైంగికంగా వేధించిన ఘటనపై సోషల్ మీడియాలో వ్యక్తమవుతున్న భిన్నాభిప్రాయాల నేపథ్యంలో.. ఆ సంఘటనను ప్రస్తావించకుండానే కృతి ఇన్‌స్టా స్టోరీలో ఈ వ్యాఖ్యలు చేశారు. “ఇది స్త్రీ, పురుషుల మధ్య పోరాటం కాదు. స్త్రీలను తక్కువగా చూసే పురుషులకు, అలాగే పితృస్వామ్యాన్ని ఒక సాంస్కృతిక విలువగా భావిస్తున్న స్త్రీలకు మధ్య జరుగుతున్న పోరాటం. లైంగిక హింస నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో మహిళలకు ఇంకెంత కాలం బోధిస్తూనే ఉంటారు? పురుషులకు మహిళలను వేధించవద్దని ఎందుకు చెప్పడం లేదు? ఒక మైనర్‌పై అత్యాచారం జరిగినప్పుడు ఆ దారుణానికి పాల్పడిన వ్యక్తి మనస్తత్వం ఎలాంటిది అని ఎందుకు ప్రశ్నించరు? దానికి బదులుగా అందరూ ఆ అమ్మాయి ఏ దుస్తులు వేసుకుంది, ఎక్కడ ఉంది, ఎవరితో ఉంది, ఎందుకు బయటకు వెళ్లింది, ఆమె కుటుంబం ఎందుకు అనుమతించింది అని అడుగుతూనే ఉంటారు. తమను తాము సురక్షితంగా ఉంచుకునేందుకు మరింత జాగ్రత్తగా ఉండాలని మహిళలకు ప్రతిసారీ చెప్పడం ఆపండి. పురుషులకు మహిళలను గౌరవంగా చూడటం, తమ హద్దుల్లో ఉండడం నేర్పించాలి. వారి ప్రవర్తనకు బాధ్యత వహించడం, అంగీకారం, గౌరవం అంటే ఏమిటో తెలియజేయాలి. తప్పుగా ప్రవర్తించే పురుషుల తప్పుల భారాన్ని మహిళలపై మోపడం ఆపండి” అని అందులో పేర్కొన్నారు కృతి.





# నన్ను అర్థాంతరంగా తొలగించి అన్‌లక్కీ హీరోయిన్‌గా ముద్రవేశారు..

బాలీవుడ్‌లో వరుస సినిమాలతో దూసుకుపోతున్న స్టార్ బ్యూటీ తాప్సీ పన్ను తన సినీ కెరీర్‌లో ఎదురైన షాకింగ్ అనుభవాల గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సినిమాలు షూటింగ్ దశలో ఉన్నప్పుడు లేదా డేట్స్ లాక్ చేసుకున్న తర్వాత కూడా తనను సడన్‌గా ప్రాజెక్ట్‌ల నుంచి తప్పించిన సందర్భాలు ఉన్నాయని వెల్లడించారు. తాను ఎలాంటి తప్పు చేయకపోయినా కేవలం హీరోల ఇగో, భార్యల అభద్రతాభావం వల్లే కొన్ని సినిమాల నుంచి తనను తొలగించారని తాప్సీ తెలిపారు. ఒకానొక సందర్భంలో సినిమా షూటింగ్‌కు డేట్స్ అన్నీ లాక్ చేసుకున్న తర్వాత తనను ప్రాజెక్ట్ నుంచి తీసేశారని చెప్పారు. అసలు కారణం ఏంటని తాను పదే పదే ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానం చెప్పలేదని, బహుశా ఆ హీరోకు తనకు ఇష్టమైన మరో హీరోయిన్‌ను తీసుకోవాలనిపించి ఉండవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు.

అయితే తనకు కెరీర్‌లో ఎదురైన వాటిలో అత్యంత చెత్త కారణం ఏమిటంటే.. "హీరో భార్యకు నువ్వంటే ఇష్టం లేదు, అందుకే నిన్ను సినిమా నుంచి తొలగించాం" అని చెప్పడమేనని తాప్సీ షాకింగ్ నిజం బయటపెట్టారు. ఒకనొక దశలో, తన సినిమాలు వరుసగా విఫలమయ్యాక, తనను అన్‌లక్కీ హీరోయిన్‌గా ముద్రవేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే, సినిమాల్లో గ్లామర్ పాత్రల గురించి మాట్లాడుతూ.. తాను మొదట్లో సినిమాల్లో నటించేటప్పుడు ఆ సన్నివేశాలు ఏ విధంగా వస్తాయో సరిగ్గా అర్థమయ్యేది కాదని అన్నారు. కానీ సినిమా తెరపై చూసిన తర్వాత కొన్ని సీన్లు మరీ ఎక్కువగా, అసహజంగా చూపించినట్లు అనిపించిందని వాపోయారు. ఏ సినిమాలోనైనా అందంగా, గ్లామర్‌గా కనిపించవచ్చు కానీ.. దాన్ని అనవసరంగా అసభ్యకరంగా చూపించడం సరికాదని తాప్సీ అభిప్రాయపడ్డారు. ఇండస్ట్రీలో హీరోయిన్లు ఎదుర్కొంటున్న ఈ తీరుపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.

# మీ ప్రయాణం ప్రత్యేకమైనది..



హీరో కార్తీ పోలీస్ శాఖపై చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కోయంబత్తూరులో జరిగిన 'మాజీ పోలీసు అధికారుల పబ్లిక్ వెల్ఫేర్ ట్రస్ట్' 10వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. తమిళ నాడు పోలీసుల పనితీరు, వారిపై ఉండే ఒత్తిడి గురించి మాట్లాడుతూ.. 'ప్రస్తుత రోజుల్లో సోషల్ మీడియా ప్రభావం వల్ల పోలీస్ శాఖపై విపరీతమైన ఒత్తిడి పెరుగుతోంది. ఇన్‌స్టామార్ట్‌లో ఆర్డర్ చేసినట్టుగా, ప్రజలు ఒక గంటలోపే పోలీసులు నేరాన్ని పరిష్కరించాలని ఆశిస్తున్నారు. అయినప్పటికీ, పోలీసులు సోషల్ మీడియాను సమర్థవంతంగా ఉపయోగిస్తున్నారు. వారికి సెలవులు ఉండవు. కొత్త ప్రభుత్వం వారానికి ఒక రోజు సెలవు ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ సిబ్బంది కొరత కారణంగా అది ఇప్పటికీ కాగితాలపైనే ఉంది. ఇప్పుడు 10,000 మంది సిబ్బందిని నియమించబోతున్నారని వింటున్నాను. ఇది నిజంగా సంతోషించాల్సిన విషయం. అదంతా పక్కకు పెడితే పోలీసుల కోసం నేను ఒక్క విషయం చెప్పాలనుకుంటున్నాను.. ఎప్పుడూ మిమ్మల్ని మీరు మరెవరితోనూ పోల్చుకోకండి. మీకంటే ఎవరూ తక్కువ కాదు. మీకంటే ఎవరూ ఎక్కువ కాదు. మీతో ఎవరూ సమానం కాదు. మీ ప్రయాణం ప్రత్యేకమైనది. మీరు చరిత్ర సృష్టిం

# సోషల్ మీడియా వివాదాలకు దూరంగా ఉండండి..



సోషల్ మీడియాలో జరిగే అనవసర వివాదాలకు దూరంగా ఉండాలని కోలీవుడ్ స్టార్ హీరో సూర్య (Suriya) తన అభిమానులకు సూచించారు. నెగిటివ్ పోస్టులకు స్పందిస్తూ సమయం వృథా చేసుకోవద్దని హితవు పలికారు. ఇటీవల తన అభిమాన సంఘాల సభ్యులతో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

''సోషల్ మీడియాలో ఎవరో ఏదో పోస్ట్ చేశారని.. దానికి బదులిస్తే మనకీ వాళ్లకీ తేడా ఉండదు. మన పని మనం చేసుకుందాం.. వాళ్లను వాళ్లలాగే ఉండనిద్దాం. ఎదుటివారిని మార్చడం చాలా కష్టం. విమర్శించే వారికి సమాధానం చెబుతూ మీ శక్తిని వృథా చేసుకోకండి. మనం కేవలం ప్రేమను మాత్రమే పంచుదాం. ప్రతిరోజూ మీరు చేసే పనిపై దృష్టిపెట్టండి. కచ్చితంగా విజయం సాధిస్తారు'' అని సూర్య వివరించారు.

ఇటీవల హీరో శివకార్తికేయన్ (Sivakarthikeyan).. 'సర్దార్ 2', 'మండాడి' (Mandaadi) చిత్ర బృందాలను అభినందిస్తూ చేసిన పోస్టులు సూర్య అభిమానుల మధ్య భిన్నాభిప్రాయాలకు దారితీశాయి. ఈ నేపథ్యంలో నెట్టింట జరుగుతున్న చర్చలను ఉద్దేశించే సూర్య ఈ వ్యాఖ్యలు చేసినట్లు అభిమానులు భావిస్తున్నారు. అయితే, సూర్య ఎవరి పేరు ప్రస్తావించకుండానే ఈ సున్నితమైన సందేశం ఇచ్చారు. ఈ ఏడాది 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' వంటి వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో సూర్య మంచి ఫామ్‌లో ఉన్నారు. మలయాళ స్టార్ డైరెక్టర్ జీతు జోసెఫ్ దర్శకత్వంలో ఆయన నటించిన తదుపరి చిత్రం 'సీన్' (Scene). ఈ దీపావళి కానుకగా నవంబరు 6న ఈ సినిమా థియేటర్లలో సందడి చేయనుంది.

# వ్యక్తిగత కారణాలు, తప్పుడు నిర్ణయాల వల్ల తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొన్నా

టాలీవుడ్ టాలెంటెడ్ హీరోయిన్ నివేతా పేతురాజ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో వరుస అవకాశాలతో దూసుకుపోతున్నారు. కొంతకాలం సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, త్వరలో 'ఆదర్శ కుటుంబం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నివేతా తన గత జ్ఞాపకాలను పంచుకుంటూ ఎమోషనల్ అయ్యారు. 2023లో కొన్ని పొరపాట్లు, వ్యక్తిగత కారణాల వల్ల తాను తీవ్రమైన డిప్రెషన్, ఒత్తిడిని ఎదుర్కొన్నానని చెప్పారు. ఆ కష్టకాలం నుంచి బయటపడేందుకు చాలా సమయం పట్టిందని, అప్పట్లో సినిమాలను పూర్తిగా వదిలేయాలని కూడా ఆలోచించినట్లు తెలిపారు. అయితే అదృష్టవశాత్తూ పరిస్థితులు చక్కబడి మళ్లీ మంచి అవకాశాలు రావడంతో తిరిగి నటనపై దృష్టి పెట్టానని అన్నారు.

అలాగే తన కెరీర్ మొదట్లో సొంత రూపంపై అసంతృప్తితో పెదవులకు సర్జరీ చేయించుకోవాలని భావించినట్లు సంచలన నిజం బయటపెట్టారు. ఆ విషయంపై డాక్టర్‌ను సంప్రదించగా.. ఆయన గట్టిగా హెచ్చరించడంతో ఆ ఆలోచనను విరమించుకున్నట్లు తెలిపారు. సాయి పల్లవి, నిత్యామీనన్ లాంటి నటీమణులు ఎలాంటి సర్జరీలు లేకుండా తమ సహజ సౌందర్యంతోనే ప్రేక్షకులను అలరిస్తున్నారని, వారిని చూశాకే తన రూపురేఖల గురించి అనవసరంగా టెన్షన్ పడ్డానని గ్రహించినట్లు చెప్పారు. సాయి పల్లవి ఇచ్చిన స్ఫూర్తితోనే ప్లాస్టిక్ సర్జరీ ఆలోచనను పూర్తిగా మార్చుకున్నానని నివేతా స్పష్టం చేశారు. కష్టకాలం నుంచి బయటపడి ఇప్పుడు మళ్లీ బిజీ లైఫ్‌లోకి రావడం చాలా ఆనందంగా ఉందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.



# నాలుగు సిరీస్‌లుగా 'రణబాలి' డాక్యుమెంటరీ..



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ (Vijay Deverakonda) నటిస్తున్న తాజా పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'రణబాలి' (Ranabaali). ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదలైన 'ఎందయ్యా సామి' (Endayya Saami) సాంగ్ మంచి టాక్‌ను సంపాదించుకున్న విషయం తెలిసిందే. ఈ సానుకూల స్పందనని మరింతగా పెంచేందుకు మేకర్స్ సరికొత్త ప్రమోషనల్ స్ట్రాటజీతో ముందుకొచ్చారు. ఇందులో భాగంగా సినిమాకు సంబంధించిన ఓ స్పెషల్ డాక్యుమెంటరీ సిరీస్‌ను విడుదల చేయనున్నారు.

మొత్తం నాలుగు ఎపిసోడ్‌లుగా రానున్న ప్రమోషన్ సిరీస్‌లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న (Rashmika), దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ స్వయంగా పాల్గొననున్నారు. సినిమా గురించి, ఆ కథ వెనుక ఉన్న ఎన్నో ఆసక్తికరమైన విషయాలను వారు ఇందులో పంచుకోనున్నారు. ఈ డాక్యుమెంటరీకి సంబంధించిన పూర్తి వివరాలను మేకర్స్ ఇంకా వెల్లడించలేదు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తోంది. వివాహం తర్వాత విజయ్, రష్మిక కలిసి నటించిన తొలి చిత్రమిదే. దసరా కానుకగా అక్టోబర్ 16న థియేటర్లలో ఈ మూవీ భారీ స్థాయిలో విడుదల కానుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502036. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502036,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2007/18184, CELL : 8008609999